# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.15-12-2018.**

## నిషేధిత ఫారెన్ సిగరెట్ ప్యాకెట్లును పరిశీలించిన పోలీస్ కమీషనర్ గారు మరియు ఐ.టి.సి అధికారులు

***సుమారు రూ.15 లక్షల విలువైన నిషేధిత పొగాకు ఉత్పత్తులు స్వాధీనం టాస్క్‌ఫోర్సు సిబ్బందిని అభినందించిన పోలీస్ కమీషనర్***

విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై కమీషనరేట్ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులపై విజయవాడ కమీషనర్స్ టాస్క్‌ఫోర్సు వారు గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో విజయవాడ సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి, గాంధీనగర్, సత్యన్నారాయణ స్వామి గుడి సమీపంలోని ఒక ఇంటిలో అక్రమంగా నిషేదిత ఫారెన్ సిగరెట్ ప్యాకెట్లు విక్రయించడానికి తీసుకుని వచ్చి నిల్వవుంచారని టాస్క్‌ఫోర్సు పోలీసు వారికి రాబడిన పక్కాసమాచారం మేరకు ఏ.సి.పి శ్రీ జి.రాజీవ్ కుమార్ గారు తన సిబ్బందితో కలసి దాడిచేసి విక్రయిస్తున్న నిందితుడిని ది.11.12.2018న అదుపులోకి తీసుకుని అతని వద్దనుండి ***సుమారు రూ.15 లక్షల విలువ కలిగిన నిషేదించిన ఫారన్ బ్రాండ్ గల 1) ప్యారీస్, 2) బ్లాక్ గోల్డ్, 3) విన్ మరియు గుట్కా ప్యాకెట్‌లను, టాటా మ్యాజిక్ వాహనం, రూ.700 నగదును స్వాధీనం*** చేసుకోవడం జరిగింది.

వివరాలలోకి వెళ్ళితే...విజయవాడ, భవానీపురం, ఆర్.టి.సి వర్క్‌షాపు రోడ్డులో నివాసం ఉండే కాకుమాను గోపి అను వ్యక్తి గత కొంత కాలం నుండి ప్రభుత్వం అనుమతి లేని ఫారన్ బ్రాండ్ కలిగిన ***1) ప్యారీస్, 2) బ్లాక్ గోల్డ్, 3) విన్*** తదితర బ్రాండ్‌లు గల సిగరెట్ ప్యాకెట్‌లను బెంగుళూరు నుండి హైదరాబాద్‌కు చెందిన హసన్ అను వ్యక్తి ద్వారా దిగుమతి చేసుకుని వాటిని విజయవాడ తీసుకుని వచ్చి విజయవాడలోని సత్యన్నారాయణపుం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గాంధీనగర్, సత్యన్నారాయణ స్వామి గుడి సమీపంలోని ఒక ఇంటిలో నిల్వ ఉంచి వాటిని విజయవాడ పరిసర ప్రాంతాలకు టాటా మ్యాజిక్ వాహనం ద్వారా తీసుకుని వెళ్ళి విక్రయిస్తున్నడు. ఈ ఫారన్ సిగరెట్‌లకు ఎటువంటి జి.ఎస్.టిలు చెల్లించ కుండా ప్రైవేట్ వ్యక్తులు ఆద్వర్యంలో వీటిని నాసిరంకం పుగాకుతో తయారు చేసి సొంతలాభాలను ఆర్జించడం కోసం వీటిని ప్రజలకు అమ్మి వారి అనారోగ్యానికి కారణం అవుతున్నారు మరియు అధిక లాభాలను గడిస్తున్నారు.

అధిక మొత్తంలో స్వాధీనం చేసుకున్న ఈ ఫారన్ సిగరెట్‌లను ఈ రోజు ది.15.12.2018న కమీషనర్ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు మరియు ఐ.టి.సి అధికారులు వాటిని పరిశీలించడం జరిగింది. ఈ సిగరెట్‌లు తయారు చేసేవారు గవర్నమెంట్‌కు ఎటువంటి జి.ఎస్.టి చెల్లించకుండా వారి సొంత లాభాలను గడించి ఐ.టి.సి కంపెనీ వారికి నష్టంవాటిల్లేలా చేస్తున్నారు. గత కొంత కాలంగా ప్రభుత్వ ఆధాయానికి గండి కొడుతున్న ఈ ఫారెన్ సిగరెట్‌లు విజయవాడ తీసుకుని వచ్చి విక్రయిస్తున్న నిందితులను పట్టుకుని ఈ తరహా నేరాలను నియంత్రిస్తున్నందుకు విజయవాడ పోలీస్ కమీషనర్ గారికి ఐ.టి.సి అధికారులు కృతజ్ఞతలు తెలియజేసినారు.

అంతట పోలీస్ కమీషనర్ గారు ఫారెన్ సిగరెట్‌లను పట్టుకోవడంలో కృషిచేసిన ఏ.సి.పి శ్రీ జి.రాజీవ్‌కుమార్ గారిని మరియు సిబ్బందిని అభినందించడం జరిగింది.

-- xx --